PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

శుక్రవారం FRI DAY 12.09.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు : 4 pages : 4 | సంపుటి :1 || సంచిక :08 || ధర : 4.00

పంచమి

శనివారం, సూర్యోదయం: 5-45, సూర్యాస్తమయం: 6-44. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి రాత్రి 12-36 వరకు. నక్షత్రం: విశాఖ ఉదయం 9-09 వరకు, తదుపరి అనురాధ, వర్జ్యం: పగలు 1-34 నుంచి పగలు 3-20 వరకు, రాహుకాలం: పగలు 3-25 నుంచి సాయంత్రం 5-02 వరకు.దుర్ముహూర్తం: ఉదయం 8-20 నుంచి ఉదయం 9-12 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-05 నుంచి రాత్రి 11-50 వరకు.అమృతకాలం: రాత్రి 12-14 నుంచి రాత్రి 2-01 వరకు.

CIRCULATED AT: WARANGAL, HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA ADILABAD, NIZAMABAD, RANGAREDDY, MAHABUBNAGAR, MEDAK

WWW.MEKARTHIDINAPATRIKA.COM

# మరోసారి భారీ వర్షాలు

## హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ కేంద్రం

**మేకార్తి దినపత్రిక హైదరాబాద్:**

నగరంలో మరోసారి వర్షం మొదలైంది. ఇవాళ(గురువారం) నగరంలోని పలు చోట్ల ఇప్పటికే కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగే పరిస్థితికి చేరుకున్నాయి. పంజాగుట్ట, అమీర్ పేట్, కూకట్ పల్లి, సికింద్రాబాద్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్?, ప్యాట్నీ, తార్నాక, ఎల్బీనగర్, పాతబస్తీ ప్రాంతాల్లో వర్షం పడింది. ఉదయం నుంచీ ఉక్కపోత వాతావరణంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నగరవాసులకు ఈ వర్షం కాస్త ఉపశమనం కలిగించింది.

నగరంలో కొన్ని గంటల నుంచి నిరంతరాయంగా కురుస్తున్న వర్షంతో రహదారులపై నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. యూసఫ్?గూడ, మధురానగర్?, అమీర్?పేట్?, ఎస్ఆర్? నగర్?, ఎర్రగడ్డ, సనత్? నగర్?, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్? పరిసర ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో ఈ వర్షాలు మొదలయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే నాలుగు రోజులు రాష్ట్రంలో ఉరుములతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లోనూ ఇవాళ (గురువారం) వర్షం కురిసింది. ఆదిలాబాద్?, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్?, నిజామాబాద్?, రాజన్న



సిరిసిల్ల, జయశంకర్? భూపాలపల్లి, మహబూబాబాద్?, సిద్దిపేట, మెదక్?, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# రాజీనామా చేసి పోటీ చేద్దాం

## గెలుపెవరిదో చూద్దాం

**హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు మేకార్తి దినపత్రిక :**

బీజేపీ రాష్ట్ర కమిటీని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కనుసన్నల్లో వేశారని, ఈ కమిటీతో ప్రభుత్వం ఏర్పడితే తాను రాజకీయ సన్యాసం చేస్తానని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యానించారు. రాజీనామా చేసి, స్వతంత్రంగా పోటి చేసి ఎవరు గెలుస్తారో చూద్దామంటూ ఆయన కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు. పార్టీలో తాను ఏ పదవులూ ఆశించలేదని, అయితే పార్టీ నుంచి తనకు ఎలాంటి సహకారమూ లభించలేదన్నారు. అధ్యక్షుడు రాంచందర్‌రావును రబ్బర్ స్టాంప్‌గా మార్చారని, బీజేపీని డమ్మీ చేయడానికి కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో ప్రభుత్వం ఏర్పడే అవకాశం ఉన్నప్పటికీ కుట్రలు చేశారని ఆయన చెప్పారు. వేరే పార్టీల్లో చేరను ఇతర పార్టీల్లో చేరనని, ఎప్పటికీ బీజేపీలోనే ఉంటానని రాజాసింగ్ స్పష్టం చేశారు. కేంద్ర పెద్దల పిలుపు కోసం ఎదురుచూస్తున్నానని, వారిని కలిసి పార్టీని నాశనం చేస్తున్నది ఎవరో చెబుతానన్నారు. పార్టీ పెద్దలు చెప్పినట్లు నడచు కుంటానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాలను పరిరక్షించాలని,



మతమార్పిడిలను కఠినంగా అరికట్టాలని కూటమి ప్రభుత్వానికి రాజాసింగ్ సూచించారు. హిందువుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా రాజకీయంగా లబ్ధి పొందుతారని చెప్పారు. ముస్లింల కోసం కష్టపడినా వారు ఓట్లు వేయరని రాజాసింగ్ వ్యాఖ్యానించారు

# మ్యాన్ హెూల్‌లో పడిపోయిన ఐదేళ్ల బాలిక



**మేకార్తి దినపత్రిక హైదరాబాద్:**

యాకత్ పురాలో చోటు చేసుకున్న ఓ ప్రమాదకర సంఘటనపై చార్మినార్ జోనల్ కమిషనర్ స్పందించారు. మౌలాకా చిల్లా ప్రాంతానికి చెందిన ఐదేళ్ల బాలిక ఓపెన్‌గా ఉన్న మ్యాన్ హెూల్‌లో పడిపోయిన ఘటన స్థానికులను, అధికారులను ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. అయితే, అదృష్టవశాత్తూ అక్కడే ఉన్న స్థానికులు వెంటనే స్పందించి ఆ చిన్నారిని బయటకు తీశారు. ఈ ఘటనలో బాలికకు ఎలాంటి తీవ్రమైన గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే లోకల్ డిప్యూటీ కమిషనర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం చిన్నారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై సమాచారం తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆ బాలిక సురక్షితంగా ఉన్నట్లు తెలుస్తోంది.

కాగా, నిన్న హైడ్రా సిబ్బంది మ్యాన్ హెూల్‌ను శుభ్రం చేసిన తర్వాత, తిరిగి మూయకుండా అక్కడి నుంచి వెళ్లినట్టు తెలుస్తోంది. ఈ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనను హైడ్రా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు చార్మినార్ జోనల్ కమిషనర్ తెలిపారు. ఇలాంటి అవాంఛనీయ ఘటనలు మళ్లీ ఎక్కడా జరగకుండా చర్యలు తీసుకుంటామని, సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేసినట్టు పేర్కొన్నారు.

# బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుంది

## మంత్రి పొంగులేటి ఫైర్



**హైదరాబాద్, సెప్టెంబరు మేకార్తి దినపత్రిక :**


తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేస్తుంటే.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం అడ్డుకుంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబా ద్‌లోని మంత్రి పొంగులేటి నివాసంలో కాంగ్రెస్ నేతలు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ,వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదా రులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియా తో మాట్లాడారు. కామారెడ్డి బీసీ విజయోత్సవ బహిరంగ సభ విజయవంతం కోసం జనసమీకరణ ఏర్పాట్లపై చర్చించామని తెలిపారు. 42శాతం బీసీ రిజర్వేషన్లతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. బహుజన వర్గాల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

**కేసీఆర్ ప్రభుత్వం ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదు:**

బీర్ల ఐలయ్య గత కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో పేదలకు ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్లు కూడా ఎందుకు ఇవ్వలేదని తెలంగాణ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రశ్నించారు. ఆలేరు నియోజకవర్గానికి 3700 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని తెలిపారు. ప్రజా పాలనతో, బీర్ల ఫౌండేషన్ సహకారంతో పేదలకు ప్రోత్సాహం ఇస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు పట్టుబట్టలు, పొట్టేలు బహుకరిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇవాళ(గురువారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. ఆలేరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లను పార్టీలకు అతీతంగా ఇస్తున్నామని మాటిచ్చారు. 2007లో వర్టూర్ గ్రామంలో దళిత వాడల్లో మాజీ సీఎం కేసీఆర్ పల్లెనిద్ర చేశారని గుర్తుచేశారు. అప్పుడు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని పేదలకు కేసీఆర్ చెప్పారని.. కానీ తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని ధ్వజమెత్తారు. పేదలను కేసీఆర్ నట్టేట ముంచారని మండిపడ్డారు. చట్టం తన పని తాను చేసుకుపోతోందని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో కక్ష సాధింపు ఉంటే అధికారంలోకి వచ్చిన వారంలోపే బీఆర్ఎస్ నేతల అరెస్టులు ఉండేవని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల బిల్లుపై గందరగోళం

## స్పందించిన రాజ్‌భవన్



**మేకార్తి దినపత్రిక హైదరాబాద్:**

తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లుపై సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన న్యూస్ అవాస్తవమని రాజ్‌భవన్ అధికారులు స్పష్టం చేశారు. తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు ఇంకా పెండింగ్‌లోనే ఉందని తెలిపారు. రిజర్వేషన్ల బిల్లుపై గవర్నర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. పలు గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో.. విలీనం చేస్తూ.. జారీ చేసిన మెమోతో ఈ గందరగోళం నెలకొందని వివరించారు. అయితే.. గత కొన్ని గంటలుగా.. తెలంగాణలో 42% బీసీ రిజర్వేషన్లకు లైన్ క్లియర్ అయ్యిందని.. సోషల్ మీడియాలో, ప్రముఖ టీవీ ఛానల్స్‌లో ప్రచారం అయ్యింది. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం తెలిపినట్లు, 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంటున్నట్లు వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ మేరకు స్పందించిన రాజ్‌భవన్ అధికారులు ఇదంతా అవాస్తవమని తేల్చి చెప్పారు.

# ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్ రూ.1000 కోట్ల దోపిడీ



**మేకార్తి దినపత్రిక హైదరాబాద్:**

నగరంలోని మాదాపూర్‌లో తాజాగా భారీ మోసం వెలుగులోకి వచ్చింది. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల పై లాభాల ఆశ చూపిన ఏవీ టెక్నాలజీస్ అనే సంస్థ ప్రజల నుంచి ఏకంగా రూ.1000 కోట్లు తీసుకున్నట్టు బయటపడింది. ఏవీ టెక్నాలజీస్, ఐఐటీ టెక్నాలజీస్, ఏవీ రియల్టీ పేరుతో నిర్వాహకులు మోసాలకు తెరతీశారు. భారీగా డబ్బు దండుకున్నారు.

తమ కంపెనీల ద్వారా స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడితే భారీగా లాభాలు వస్తాయని ఉచ్చులోకి దింపి అమాయకులను మోసం) చేశారు. పెట్టుబడులపై ఆరు శాతం వడ్డీ వస్తుందని నమ్మకంగా చెప్పి నట్టేట ముంచేశారు. రెండు రాష్ట్రాల్లోనూ సుమారు 4,500మంది ఈ సంస్థ బారిన పడి సొమ్ము పోగొట్టుకున్నట్టు తెలుస్తోంది.

# కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల గొంతుకోసింది




**హైదరాబాద్, సెప్టెంబరు, మేకార్తి దినపత్రిక**

రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్. సంచలన వ్యాఖ్యలు చేశారు. సర్కారు కొలువు కోసం ఏళ్ల తరబడి కష్టపడి తమ విలువైన సమయాన్ని అమ్మా, నాన్నల కష్టార్జితాన్ని ధారపోసి పోటీ పరీక్షలు రాసే తెలంగాణ యువత నమ్మకాన్ని ఈ కాంగ్రెస్ సర్కార్ వమ్ముజేసిందని ధ్వజమెత్తారు మాజీమంత్రి కేటీఆర్. అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకలకు కాంగ్రెస్ ప్రభుత్వం కారణమైందని మండిపడ్డారు. అంగట్లో కొలువులు అమ్ముకొని ఈ ప్రభుత్వం నిరుద్యోగుల గొంతుకోసిందని ఆక్షేపించారు.

గ్రూప్– 1 పరీక్ష నిర్వహణలో ఫెయిలైన రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదని హెచ్చరించారు.తెలంగాణ హైకోర్టు ఆదేశించినట్లుగా గ్రూప్ –1 పరీక్ష మళ్లీ తాజాగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రూప్ –1 పరీక్షలో అవకతవకలపై జ్యుడీషియల్ కమిషన్ వేయాలని సూచించారు. గ్రూప్ –1 పరీక్షలో అసలు దొంగలెవరో తేల్చాలని కోరారు. ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసపూరిత వాగ్దానంపై ప్రత్యేకంగా అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసి చర్చించాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు.

PRGI NO: TGTEL/25/A2356
మేకార్తి దినపత్రిక
12- 09 -2025 శుక్రవారం

## బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్



**మేకార్తీక్ దినపత్రిక సెప్టెంబర్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని అంబా భవాని ఫంక్షన్ హాల్లో నెహ్రూ నగర్ లో మూడో మహాసభ 15 9 2025 రోజున ఉదయం 10 గంటలకు జరుపబడుతుంది ఇట్టి కార్యక్రమానికి భవనిర్మాణ కార్మికులందరూ జయప్రదం చేయాలని కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇందులో పాల్గొన్నవారు బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గీస బిక్షపతి , అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ సభ్యులు సంఘం దేవయ్య పిట్ల రాజు ఇల్లందుల నరసింహులు వివిధ గ్రామాల కార్మికులు కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది

## ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్



VEMULA SRINIVASULU, LLM., MBA., O.S.D. TO CHIEF MINISTER GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

**మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్**

జగిత్యాల జిల్లాకు చెందిన బైనగిరి రాములు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసువత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2,00,000 లక్షల ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు..

## రాధాకృష్ణన్,రేపు ప్రమాణ స్వీకారం



మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ హైదరాబాద్

దేశ 15వ ఉపరాష్ట్రపతిగా రేపు రాష్ట్రపతి భవన్లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సిపి రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సీపీ ఘన విజయం సాధిం చిన సంగతి పాఠకులకు తెలిసిందే..

ఆయన ఉపరాష్ట్రపతి బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. సెప్టెంబర్ 12వ తేదీన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్య తలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.

అందుకోసం రాష్ట్రపతి భవన్లో ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి.భారత ఉ పరాష్ట్రపతి పదవికి జగ దీప్ దన్ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది.

ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ను రంగలోకి దింపారు. అలాగే ప్రతిపక్ష ఇండి కూట మి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ మరికొన్ని గంటల్లో రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్**
**చేర్యాల ప్రతినిధి కర్రోళ్ల నవజీవన్**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుని గా ఎన్నికైన మరాఠి సంతోష్ అదేవిధంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైన చదరపల్లి నరేష్ ను అభినందిస్తూ, అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కర్రోళ్ల అన్నమ్మ దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మరియు కర్రోళ్ల నవజీవన్ మాదిగ జర్నలిస్టుల ఫోరం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు తమ స్వగృహమునందు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ మిత్రులు కర్రోళ్ల విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# సైబర్ నేరాల గురించి అవగాహన




**మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్**
**మద్దూర్ ప్రతినిధి కర్రోళ్ల నవజీవన్**

కొండాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి, అవగాహన కల్పించిన మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్, హుస్నాబాద్ షీటీమ్ బృందం

మద్దూర్ ఎస్ఐ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

సోషల్ మీడియా, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలి సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, గూగుల్ పే ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి, బ్యాంకు అధికారులు ఎవరూ మన వివరాలు ఎప్పుడు కూడా అడగరు, బ్యాంకు ఖాతా ఓకే ఓపెన్ చేసేటప్పుడే మన ఆధార్ కార్డు పాన్ కార్డు అన్ని వివరాలు ఐడి ప్రూఫ్ తీసుకొని మనకు అకౌంట్ ఇస్తారు, వాళ్లు ఎప్పుడు కూడా ఆ వివరాలు అడగరు, ప్రతి ఒక్కరూ ఇది గమనించాలి. ఇలా అడిగి ఎవరైనా ఫోన్ చేస్తే తప్పకుండా సైబర్ నేరమని వెంటనే ఆ ఫోన్ కట్ చేసి వచ్చిన నెంబర్ ను బ్లాక్ చేయాలి. ఫైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ మీ బంధువులు కానీ ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ బుచ్చిరెడ్డి, మరియు ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం ఏఎస్ఐ సదయ్య, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో సుమారు 7 లక్షల పైగా బీడీ కార్మికులు




మే కార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి

కంపెనీలో తెలంగాణలో సుమారు 3 లక్షల బీడీ కార్మికులు పనిచేస్తున్నారు అని అంచనా ఈ కంపెనీ ప్రతినెల బలవంతంగా 200 రూపాయల విలువ గల చిప్స్ ప్యాకెట్లను బీడీ కార్మికులకు ఇస్తోంది. ఇలాంటి ప్యాకెట్ల ఖర్చును కార్మికుల జీతం నుండి కట్ చేస్తోంది.అదే విధంగా, రాఖీ పండుగ సందర్భంగా ప్రతి బీడీ కార్మికురాలు కు ఒక్కో 90 రూపాయల స్వీట్ బాక్సు బలవంతంగా ఇచ్చింది. ఒక్క రాఖీ పండుగ రోజే సుమారు 2.7 కోట్ల రూపాయల విలువైన వ్యాపారం చేసుకుంది.తెలంగాణలో మొత్తం 6 కోట్ల రూపాయల వరకు ప్రతినెల ఈ రకమైన వస్తువుల ద్వారా సొమ్ము చేసుకుంటుంది . ఇది నెలకు 3,000 నుంచి 4,000 రూపాయల వేతనంతో పని చేసే బీడీ కార్మికులపై భారంగా ఉంటుంది.ఈ స్నాక్స్, స్వీట్ బాక్సులు బి.డీ. కంపెనీలో కాకుండా స్వీట్ హౌస్ లేదా ఫుడ్ కోర్ట్ వంటి చోట్ల అమ్మడంతో బీడీ కార్మికులలో భారం పడదు ఇష్టం ఉన్నవారు మాత్రమే తీసుకుంటారు, దీనివల్ల కార్మికులపై ఒత్తిడి తగ్గవచ్చు.ఇవి తినడం వల్ల ఇంట్లో ఉండే చిన్న పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు

నోటీస్ కంపెనీ యాజమాన్యం బలవంతంగా టేకేదారులు మునియములతో బీడీ కార్మికులతో కొనిపిస్తుంది

# ఒక్కసారి వరి వేస్తే ఆరు సార్లు కోత

### 17 దేశాలతో పాటు తమిళనాడు, ఒడిశాలో ప్రయోగాత్మక సాగుకు శ్రీకారం



**మే కార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి**

ఒక్కసారి నాట్లేసి మూడేళ్లలో వరుసగా ఆరు సార్లు పంట కోసుకునే రోజులు రానున్నాయి. ఇలాంటి వరిని 'పెరెన్నియల్ రైస్'(పీఆర్) అంటున్నారు. ఈ విలక్షణ వరి వంగడాలను రూపొందించుకున్న చైనా ఏడేళ్లుగా సాగు చేస్తోంది. ఉత్పత్తి ఖర్చులు 40% మేరకు తగ్గుతాయి. నికరలాభం పెరుగుతుంది.పనిలో పనిగా భూసారం, జీవవైవిధ్యం కూడా పెరుగుతుంది. చైనా తదితర దేశాల్లో ఏటేటా పీఆర్ వరి సాగు విస్తరిస్తోంది. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) కూడా దీనిపై తాజాగా దృష్టి సారించింది. 'ఫార్మింగ్ సిస్టం' జర్నల్ తాజా సంచికలో భారతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఐఆర్ఆర్) శాస్త్రవేత్త డాక్టర్ విజయకుమార్ షణ్ముగం రాసిన అధ్యయన పత్రం ఆధారంగా ప్రత్యేక కథనం ఖర్చులు పెరిగిపోవటం, ఆదాయం తగ్గిపోవటం, నీటి అవసరాలు పెరగటం, భూసారం క్షీణించటం, హరితగృహ వాయువులతో పర్యావరణానికి తీరని హాని జరగటం.. ఇవీ ప్రస్తుతం మన దేశంలో వరి వ్యవసాయాన్ని వేధిస్తున్న సవాళ్లు. దాదాపు ఈ సమస్యలన్నిటికీ ఏకకాలంలో చెక్ పెట్టే అద్భుతమైన 'పెరెన్నియల్ రైస్' వంగడాలను చైనా శాస్త్రవేత్తలు రూపొందించారు. ఈ వరి వంగడాలను చైనాలో రైతులు ఏడేళ్లుగా సాగు చేస్తున్నారు.

సాధారణంగా వరి పంటను ఒక్కసారి నాటితే ఒక్కసారే పంట చేతికి వస్తుంది. తర్వాత సీజన్లో మళ్లీ దున్ని, దమ్ము చేసి, నాట్లు వేసుకుంటున్నాం. ఈ వంగడం ఒక్కసారి నాటితే చాలు. మొత్తంగా చూస్తే పీఆర్ వరుసగా 6 సీజన్లలో తిరిగి పెరిగే వరి పంటను కోసుకోవచ్చు. పటిష్టంగా ఉండే కుదుళ్లు పంట కోసిన తర్వాత మళ్లీ చిగురించి, పిలకలన్నీ మొదటి పంటలాగే ఏపుగా పెరగటం పీఆర్23 వంగడం ప్రత్యేకత.

# అర్హులకు చేయూత ఫించన్ లబ్ధి చేకూరేలా చర్యలు



**రాజన్న సిరిసిల్ల, మే మేకార్తి దినపత్రిక**
**సెప్టెంబర్ సిరిసిల్ల ప్రతినిధి**

అర్హులకు చేయూత ఫించన్ పథకం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.

గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో చేయూత పెన్షన్ల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పి.పి.టి. ద్వారా డైరెక్టర్ సెర్ప్ గోపాల్ అధికారులకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, చేయూత పథకం కింద వృద్ధులకు, దివ్యాంగులకు, హెచ్ఐవి వ్యాధి గ్రస్తులకు, వితంతువులకు, నేతన్నలకు, గీత కార్మికులు, బీడి కార్మికులు, ఒంటరి మహిళలు, బీడి టేకేదార్లు, డయాలసిస్, ఫిలేరియా పెషెంట్లకు ప్రభుత్వం పెన్షన్ అందిస్తుందని అన్నారు.

ప్రస్తుతం వృద్ధుల పింఛన్ తీసుకుంటున్న వారు మరణిస్తే వారి స్థానంలో జీవిత భాగస్వామికి పెన్షన్ మంజూరు చేయడం, హెచ్.ఐ.వి, డయాలసిస్ పింఛన్ పోర్టల్ ఓపెన్ ఉందని అన్నారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు పెన్షన్ సంబంధించి రెండు రిజిస్టర్లు మెయింటెన్ చేయాలని ఒక రిజిస్టర్ లో మంజూరు చేసిన ఫించన్ దారుల వివరాలు, మరో రిజిస్టర్ లో అర్హత ఉన్న లబ్ధిదారుల వివరాలు రాయాలని, ప్రభుత్వం నుండి ఆదేశాలు వస్తే నూతన పెన్షన్లు మంజూరు చేయాలని అన్నారు. వృద్ధాప్య పెన్షన్ దారులు మరణిస్తే వెంటనే పెన్షన్ వారి జీవిత భాగస్వామి కు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్ జారీ వివరాల రిజిస్టర్ పక్కాగా మెయింటైన్ చేయాలని అన్నారు. బర్త్, డెత్ సర్టిఫికెట్ 6 నెలల లోపు మాత్రమే స్థానికంగా పంచాయతీ కార్యదర్శులు జారీ చేయాలని, 6 నెలల తర్వాత రెవెన్యూ డివిజన్ అధికారికి మాత్రమే ఆ హక్కు ఉంటుందని కలెక్టర్ తెలిపారు.చేయూత పింఛన్ దారులు మరణిస్తే వెంటనే చనిపోయినట్లు మార్కింగ్ చేయాలని అన్నారు. పెన్షన్ తీసుకుంటున్న వారు శాశ్వతంగా వలస పోతే క్షుణ్ణంగా విచారించిన తర్వాత పెన్షన్ తీసి వేయాలని అన్నారు. ప్రజా భవన్ దగ్గర జరిగే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులను వెంటనే ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి రిపోర్టు 3 నుంచి 4 రోజులలోసమర్పించాలని కలెక్టర్ తెలిపారు.నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం అర్హులైన పేదలకు అందాలని కలెక్టర్ తెలిపారు. ఈ పథకం కింద 18 నుంచి 59 సంవత్సరాల వయసు గల నిరుపేద కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణించినట్లయితే ఒకేసారి 20 వేల రూపాయల సహాయం అందుతుందని, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని అన్నారు.ఆపద్బంధు, జె.బి.వై., ఏఏబివై పథకం లబ్ధిదారులకు ఈ స్కిమ్ వర్తించదని అన్నారు. ఈ పథకం కింద వచ్చిన దరఖాస్తులను తహసిల్దార్ క్షుణ్ణంగా విచారించి ఆర్డిఓ లకు రిపోర్ట్ అందించాలని, డిఆర్ఓ ద్వారా సెర్ఫ్ కు దరఖాస్తులు పంపడం జరుగుతుందని అన్నారు. ఆధార్ కార్డు, డెత్ సర్టిఫికెట్ ,బ్యాంక్ పాస్ పుస్తకం రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం మొదలగు పత్రాలతో వీటిని పరిశీలించాలని అన్నారు. జిల్లాలో ఆత్మహత్యలు చేసుకున్న రైతు నేతన్న కుటుంబాలలో ఈ పథకానికి ఎవరైనా అర్హులు ఉంటారు లేదు పరిశీలించి ప్రతిపాదన సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డైరెక్టర్ సెర్ప్ గోపాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శుల, వార్డ్ ఆఫీసర్లు పోస్టల్ సిబ్బంది సెక్షన్ అసిస్టెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుడి కష్టార్జితం సౌదీ బ్యాంకులో బందీ



**మేకార్తి దిన పత్రిక సెప్టెంబర్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండలం, తెర్లుమద్ది గ్రామానికి చెందిన రాగం రాజమల్లు సౌదీ అరేబియా దేశం అభా పట్టణ సమీపంలోని అల్-హరాజా మున్సిపాలిటీలో 2014 నుంచి 2025 వరకు 10 సంవత్సరాల పాటు క్లీనర్ గా పనిచేశాడు. రాజమల్లు పనిచేసిన పదేళ్ల కాలానికి సంబంధించిన 'ఎండ్ ఆఫ్ సర్వీస్ బెనిఫిట్స్' (ఉద్యోగ విరమణ ప్రయోజనాలు) 21,500 సౌదీ రియాళ్ళు (సుమారు రూ. 5 లక్షలు) సొమ్మును యాజమాన్యం సౌదీ లోని అతని బ్యాంకు ఖాతాలో జమ చేసింది. డబ్బు ను అకౌంట్ నుంచి తీసుకునే లోగానే అతన్ని ఫిబ్రవరి 12న ఇండియాకు పంపించేశారు.

సౌదీ నేషనల్ బ్యాంక్' లోని తన ఖాతాలో ఉన్న సొమ్మును ఇండియాలోని తన బ్యాంకు ఖాతాకు బదిలీ చేయించాలని లేదా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ద్వారా అందించాలని కోరుతూ రాజమల్లు

హైదరాబాద్, బేగంపేట ప్రజాభవన్లో 'సీఎంప్రవాసీ ప్రజావాణిలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, గల్ఫ్ జెఏసి నాయకుడు తోట ధర్మేందర్ లు అతనికి అండగా నిలిచారు.ఈ డబ్బును సౌదీ బ్యాంక్ నుంచి భారత్ కు బదిలీ చేయించడానికి, తమ కంపెనీ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (పీఆర్వో), పాకిస్థాన్ జాతీయుడైన మహమ్మద్ బిలాల్ కు 'పవర్ ఆఫ్ అటార్నీ' ఇచ్చానని రాజమల్లు తెలిపారు. తన సమస్యను జిద్దా లోని ఇండియన్ కాన్సులేట్ (భారత దౌత్య కార్యాలయం) దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆయన కోరారు.

# జాతీయం

## భారీ ఎన్‌కౌంటర్

### 10 మంది మావోయిస్టులు మృతి



**ఛత్తీస్‌గఢ్ మేకార్తి దినపత్రిక**

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ కేంద్ర కమిటీ సభ్యుడు మోదెం బాలకృష్ణ మృతి

ఇంటర్నెట్ డెస్క్: ఛత్తీస్‌గఢ్‌లో తాజాగా జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మనోజ్ అలియాస్ మోదెం బాలకృష్ణ మరణించారు. గరియాబంద్ జిల్లాలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో మనోజ్ సహా మొత్తం 10 మంది మావోయిస్టులు మృతి చెందారు. ప్రస్తుతం అక్కడ ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## మహారాష్ట్ర గవర్నర్ బాధ్యతల నుంచి తప్పుకున్న సీపీ రాధాకృష్ణన్



**మేకార్తి దినపత్రిక ఇంటర్నెట్ డెస్క్:**

ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్ తాజాగా మహారాష్ట్ర గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. ప్రస్తుత గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర గవర్నర్ బాధ్యతలను అప్పగించారు. మరోవైపు రేపు (శుక్రవారం) ఉపరాష్ట్రపతి ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి ఇటీవల జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే తరఫున బరిలోకి దిగిన సీపీ రాధాకృష్ణన్ 152 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన విషయం తెలిసిందే. ఇండి కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోలవగా రాధాకృష్ణన్‌కు అనుకూలంగా 452 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 781 ఎంపీల్లో 767 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 14 మంది ఎంపీలు గైర్హాజరయ్యారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నిక అనంతరం మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి సీపీ రాధాకృష్ణన్ తాజాగా తప్పుకున్నారు. దీంతో, మహా గవర్నర్ బాధ్యతలను రాష్ట్రపతి ముర్ము ఆచార్య దేవవ్రత్‌కు బదిలీ చేశారు.

ఇక సీనియర్ నేత దేవవ్రత్ ఆగస్టు 2015 నుంచి జులై 2019 వరకూ హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా పనిచేశారు. జులై 2019 నుంచి గుజరాత్ గవర్నర్‌గా సేవలందిస్తున్నారు.

## డీఎంకే నిలిపేసిన పథకాలు మళ్లీ ప్రారంభిస్తాం



**మేకార్తి దినపత్రిక చెన్నై:**

తాము అధికారంలోకి వస్తే డీఎంకే ప్రభుత్వం నిలిపేసిన పథకాలను మళ్లీ ప్రారంభిస్తామని మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి( ప్రకటించారు. కోవై జిల్లా పొల్లాచ్చి అసెంబ్లీ నియోజకవర్గంలో బుధవారం ఉదయం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో కుల సంఘాల ప్రతినిధులు, రైతులు, నేత కార్మికులు, పరిశ్రమల యజమానులు పాల్గొన్నారు. ఈపీఎస్ ప్రసంగానికి ముందుగా ఆయా సంస్థల తరఫున ప్రతినిధులు తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రస్తావించారు.ి ఈ సందర్భంగా ఓ రైతు మాట్లాడుతూ... అన్నాడీఎంకే ప్రభుత్వ హయాంలో కల్లు దుకాణాలు ఎందుకు ప్రారంభించలేదని నిలదీయడంతో సభలో కాసేపు గందరగోళం నెలకొంది. అనంతరం ఈపీఎస్ మాట్లాడుతూ... రేషన్ దుకాణాల్లో పామాయిల్‌కు బదులు కొబ్బరి నూనె పంపిణీ చేయాలని, కల్లు గీతకు అనుమతించాలని రైతులు కోరుతున్నారని, దీనిపై అన్నాడీఎంకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు.కోవై ప్రభుత్వాసుపత్రిలో రోగులకు అవసరమైన మందులు అందుబాటులో లేవన్నారు. అన్నాడీఎంకే ప్రభుత్వ హయాంలో అమలుపరిచిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాజకీయకక్ష్య కారణంగా డీఎంకే ప్రభుత్వం అటకెక్కించిందని, వాటిని తాము అధికారంలోకి వచ్చాక మళ్లీ ప్రారంభిస్తామని హామి ఇచ్చారు. సభలో మాజీ మంత్రి ఎస్పీ వేలుమణి, మాజీ డిప్యూటీ స్పీకర్ పొల్లాచ్చి జయరామన్‌తో పాటు పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు. 22న శివగంగలో ధర్నా.శివగంగ జిల్లా మానామదురై మున్సిపాలిటీ పనితీరుకు నిరసనగా ఈ నెల 22న శివగంగలో అన్నాడీఎంకే తరఫున ధర్నా నిర్వహించనున్నట్లు ఈపీఎస్ ఓ ప్రకటనలో తెలిపారు. మానామదురై సిప్కాట్ పారిశ్రామికవాడలో రెండేళ్ల క్రితం మెడికేర్ ఎన్విరాన్‌మెంటల్ సంస్థ మెడికల్ బయో వ్యర్థాలను రీసైక్లింగ్ చేసే కర్మాగారాన్ని ప్రారంభించేందుకు యత్నించగా, స్థానికులు అభ్యంతరం తెలియజేయడంతో నిలిపివేశారు. అయితే, ప్రస్తుతం డీఎంకే ప్రభుత్వం ఆ కర్మాగారానికి అనుమతులు ఇవ్వడంతో పనులు ప్రారంభించారని తెలిపారు. డీఎంకే ప్రభుత్వ తీరును, మున్సిపాలిటీ వైఖరిని ఖండిస్తూ ఈ నెల 22వ తేది ఉదయం మానామదురై తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఈపీఎస్ తన ప్రకటనలో తెలిపారు.

## రాహుల్‌గాంధీ భద్రతా ప్రోటోకాల్ పాటించడం లేదు



**మేకార్తి దినపత్రిక ఢిల్లీ:**

విదేశీ పర్యటనల సందర్భంగా భద్రతా ప్రోటోకాల్స్ ను ఉల్లంఘించారని ఆరోపిస్తూ లోక్‌సభ ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీకి సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్( లేఖ రాసింది. అలాగే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకూ %జ్రాఖీ% లేఖ రాసింది. లేఖలో రాహుల్ గాంధీ తన భద్రతను సీరియస్‌గా తీసుకోవడం లేదని సీఆర్‌పీఎఫ్ వీవీఐపీ సెక్యూరిటీ చీఫ్ సునీల్ జూన్ ఆరోపించారు. ఎవరికీ సమాచారం ఇవ్వకుండా విదేశాలకు ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు.

ఇటీవల రాహుల్ గాంధీ చేసిన విదేశీ పర్యటనల గురించీ సునీల్ జూన్ లేఖలో ప్రస్తావించారు. ఇటలీ (డిసెంబర్ 30 నుంచి జనవరి 9 వరకు), వియత్నాం (మార్చి 12 నుంచి 17 వరకు), దుబాయ్ (ఏప్రిల్ 17 నుంచి 23 వరకు), ఖతార్ (జూన్ 11 నుంచి 18 వరకు), లండన్ (జూన్ 25 నుంచి జులై 6 వరకు), మలేషియా (సెప్టెంబర్4 నుంచి 8 వరకు) వంటి దేశాల్లో ప్రోటోకాల్‌కు విరుద్ధంగా ఆయన పర్యటించారని పేర్కొన్నారు. బుక్కులోని ప్రోటోకాల్స్ ను రాహుల్ ఉల్లంఘిస్తున్నారని చెప్పుకొచ్చారు.

ప్రస్తుతం రాహుల్ గాంధీకి అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజన్ తో ం కేటగిరీ భద్రతను కల్పిస్తున్నట్లు అధికారి తెలిపారు. %ంాూాూా% అనేది ఎక్కువ ప్రమాదం పొంచి ఉన్న వ్యక్తులకు అందించే అత్యున్నత స్థాయి రక్షణల్లో ఒకటిగా పేర్కొన్నారు. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ కమాండోలతో సహా దాదాపు 55 మంది భద్రతా సిబ్బందిని రాహుల్ గాంధీ కలిగి ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు. %ూాూా% కింద భద్రతా సిబ్బంది, స్థానిక పోలీసులు, నిఘా అధికారుల సమన్వయంతో వీఐపీలు సందర్శించే ప్రదేశాల్లో ముందస్తు నిఘా నిర్వహిస్తారని వెల్లడించారు.

అయితే 2023లో కశ్మీర్ యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీకి ఊహించని విధంగా భారీ జనసమూహం స్వాగతం పలికారు. అప్పుడు భద్రతా ఏర్పాట్లలో లోపాలు జరిగాయని కాంగ్రెస్ ఆరోపించింది. ఆయన జనసమూహం మధ్యలో ఇరుక్కుపోయారని, దాదాపు 30 నిమిషాల పాటు కదలలేకపోయారని పార్టీ వివరించింది. తాజాగా.. డిసెంబర్ 24న దేశ రాజధానిలోకి ప్రవేశించిన భారత్ జోడో యాత్రలో భద్రతా ఉల్లంఘనలు జరిగాయని ఆరోపిస్తూ కొన్ని రోజుల క్రితం కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు కాంగ్రెస్ లేఖ రాసిన విషయం తెలిసిందే.

కాగా, రాహుల్ గాంధీ గురించి సీఆర్‌ఎఫ్ లేఖ రాయడం ఇదే మొదటిసారి కాదు. 2020 నుంచి 113 సార్లు భద్రతా మార్గదర్శకాలను ఉల్లంఘించినట్లు గతంలోనూ సీఆర్‌పీఎఫ్ ఆరోపించింది.

## అద్దె ఇంట్లో ప్రియుడితో భార్య

### సడెన్ ఎంట్రీ ఇచ్చిన భర్త



**మేకార్తి దినపత్రిక భువనేశ్వర్, సెప్టెంబర్**

ఆమె ఒక టీచర్ తన విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన బాధ్యత ఆమెపై ఉంది. కానీ, భవిష్యత్ పౌరులను సరైన మార్గంలో పయనింపజేయాల్సిన టీచరమ్మే.. వక్రమార్గం పట్టింది. ఫలితంగా ఆమె మెడకు చెప్పుల దండ వేసి ఊరంతా ఊరేగించారు. ఇంతకీ ఆ టీచర్ ఏం చేసింది.. ఎందుకు అంత పెద్ద శిక్ష విధించారనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. ఒడిశాలోని పూరి జిల్లాకు చెందిన ఓ టీచర్‌ను ఆమె భర్త చెప్పుల దండ వేసి వీధుల వెంట ఊరేగించాడు. ఆమె చేసిన తప్పు కారణంగానే తాను అలా చేశానని సదరు భర్త చెబుతున్నాడు. ఈ ఘటనకు తాలూకు వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవడంతో అదికాస్తా సెన్సేషనల్‌గా మారింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పూరీకి చెందిన ఓ మహిళ టీచర్‌గా విధులు నిర్వర్తిస్తోంది. ఆమె భర్త కాలేజీ లెక్చరర్‌గా పని చేస్తున్నాడు. అయితే, వీరిద్దరి మధ్య విభేదాలు ఉండటంతో.. ఆమె భర్త నుంచి వేరుగా ఉంటోంది. నిమపడ ప్రాంతంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని ఒంటరిగా ఉంటోంది. ఈ క్రమంలోనే.. సదరు టీచర్ తన సహచర ఉపాధ్యాయుడితో అక్రమ సంబంధం పెట్టుకుంది. ఇది తెలిసిన భర్త.. మంగళవారం రాత్రి 8 గంటల సమయం లో తన బంధుమిత్రులతో కలిసి ఆమె ఉంటున్న ఇంటి వద్దకు వచ్చాడు. ఇంట్లోకి వెళ్లి చూడగా అప్పటికే ఆమెతో పాటు ఆమె ప్రియుడు కూడా ఉన్నారు. వీరిద్దరూ అసభ్యక రమైన స్థితిలో ఉండటాన్ని గమనించిన భర్త.. ఆగ్రహంతో ఊగిపోయాడు. ఇద్దరినీ మెడపట్టుకుని ఇంటి బయటకు లాక్కొచ్చాడు. జనం అంతా చూస్తుండగా వారిని విపరీతంగా కొట్టాడు. ఆ తరువాత ఇద్దరి మెడలో చెప్పుల దండను వేసి వీధుల్లో తిప్పాడు. భార్య ప్రియుడి బట్టలు ఊడదీసి కొట్టారు. ఈ పరిణామాన్ని స్థానికులు తమ ఫోన్లలో వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దాంతో అదికాస్తా వైరల్‌గా మారింది. విషయం పోలీసులకు తెలియడంతో వారు ఘటనాస్థలికి చేరుకున్నారు. మహిళా టీచర్‌పై విచక్షణారహితంగా దాడి చేసిన కారణంగా ఆమె భర్తను, మరొకరిని అరెస్ట్ చేశారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని తదుపరి విచారణ చేపట్టారు.

## పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ మేకార్తి దినపత్రిక :**

పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే.. ఆటోమెటిక్‌గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే.

ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

ఇక ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజంగా అలాంటి టైమ్ లైన్‌లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరఫు న్యాయవాది.. ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం



ఎదుట వాదించారు.

అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ ఇవ్వడమే కాకుండా.. ఈ తరహా బిల్లులు నిలిపివేతపై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

# అంతర్జాతీయం

## చార్లీ కిర్క్ హత్య



**మేకార్తి దినపత్రిక ఇంటర్నెట్ డెస్క్:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సన్నిహితుడు, సంప్రదాయ వాది చార్లీ కిర్క్‌ను హత్య చేసిన నిందితుడి కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. నిందితుడు వాడిన హైపవర్డ్ రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. హంతకుడిది కాలేజీ విద్యార్థి వయసు అయ్యుండొచ్చని ప్రాథమిక అంచనాకు వచ్చారు. నిందితుడి ఫొటోలు కూడా తమ వద్ద ఉన్నాయని యూటా డీపీఎస్ కమిషనర్ బో మేసన్ తెలిపారు. నిందితుడి జాడను త్వరలోనే కనుక్కుంటామన్న నమ్మకం తమకుందని అన్నారు.

యూటా వ్యాలీ యూనివర్సిటీ ప్రాంగణానికి కొద్ది దూరంలో ఉన్న భవనం టాపుపై నుంచి చార్లీపై హంతకుడు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. కాల్పులు జరిపిన వెంటనే అతడు అక్కడి నుంచి పారిపోయాడు. అతడు వెళ్లిన మార్గంలో ఓ చోట హైపవర్డ్ రైఫిల్ లభించిందని ఎఫ్‌బీఐ స్పెషల్ ఏజెంట్ రాబర్ట్ బూల్స్ ప్రకటించారు. నిందితుడి అడుగుజాడలను కూడా గుర్తించామని తెలిపారు.

హంతకుడి ఫొటో తమ వద్ద ఉన్నప్పటికీ ఈ విషయంలో అదనపు వివరాలను ప్రస్తుతం వెల్లడించలేమని ఎఫ్‌బీఐ స్పెషల్ ఏజెంట్ అన్నారు. త్వరలో ఫొటోను విడుదల చేస్తామని తెలిపారు. ఇప్పటికే కిర్క్ భార్యతో మాట్లాడానని, ఆమె శోకసంద్రంలో కూరుకుపోయిందని చెప్పారు. ఈ దారుణంపై అమెరికాలో సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. తుపాకీ సంస్కృతి, మాస్ షూటింగ్స్‌కు సంబంధించి ప్రశ్నలకు సమాధానం ఇస్తున్న తరుణంలో కిర్క్ హత్యకు గురైన విషయం తెలిసిందే.

## సుచిర్ బాలాజీది హత్యే



**ఇంటర్నెట్ డెస్క్: మేకార్తి దినపత్రిక**

ఓపెన్ ఏఐ పరిశోధకుడు సుచిర్ బాలాజీని ఎవరో కచ్చితంగా హత్య చేసి ఉంటారని టెక్ ఆంత్రప్రెన్యూర్ ఎలాన్ మస్క్ బహిరం గంగా తేల్చి చెప్పారు. అతడిది ఆత్మహత్య అని తాను విశ్వసిస్తున్నట్టు ఓపెన్ ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్న నేపథ్యంలో మస్క్ ఎక్స్ వేదికగా స్పందించారు.

అతడిది హత్యే అని కరాఖండీగా చెప్పారు. శామ్ ఆల్ట్‌మన్ ఇంటర్వ్యూను కూడా షేర్ చేశారు ఇంటర్వ్యూ సందర్భంగా సుచిర్ బాలాజీ మృతి గురించి శామ్ ఆల్ట్‌మన్‌పై యాంకర్ సూటి ప్రశ్నలు సంధించారు. ‘మీ ప్రోగ్రామర్‌లలో ఒకరు గతంలో సంచలన ఆరోపణలు చేశారు. మీరు జనాలకు చెందిన వాటిని వాడుకుంటూ డబ్బు చెల్లించట్లేదని ఆరోపించాడు. ఆ తరువాత అతడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. దీనిపై మీ అభిప్రాయం ఏమిటీ? అతడు నిజంగానే సూసైడ్ చేసుకున్నాడని మీరు భావిస్తున్నారా?’ అని యాంకర్ ప్రశ్నించారు దీనికి శామ్ ఆల్ట్‌మన్ స్పందిస్తూ..‘అతడిది ఆత్మహత్యే అని నేను అనుకుంటున్నాను. అతడు నాకు మరీ క్లోజ్ ఫ్రెండ్ కాకపోయినప్పటికీ ఫ్రెండ్ లాంటి వ్యక్తే. ఓపెన్‌ఏఐ సంస్థలో చాలా కాలం పనిచేశాడు. అతడి మృతి మమ్మల్ని బాగా కలచివేసింది. బాలాజీ గురించి మీడియాలో వచ్చిన విషయాలను చాలా వరకూ చదివాను. అతడిది ఆత్మహత్యే అని నాకు అనిపిస్తోంది’ అని శామ్ ఆల్ట్‌మన్ పేర్కొన్నాడు. ఈ అంశంపై ఆయన స్పందించడం ఇదే తొలిసారి గతేడాది డిసెంబర్‌లో శాన్‌ఫ్రాన్సిస్కోలోని తన అపార్ట్‌మెంట్‌లో సుచిర్ బాలాజీ మృతి చెందాడు. అతడి మృతి విషయంలో అనుమానించాల్సిందేమీ లేదని స్థానిక పోలీసులు పేర్కొన్నారు. ఆత్మహత్యగా నిర్ధారించారు. అక్కడి చీఫ్ మెడికల్ ఎగ్జామినర్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే, బాలాజీని ఎవరో హత్య చేశారని అతడి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

ఏఐ సాంకేతికతను వ్యాపారానికి వాడుకోవడంపై సుచిర్ అభ్యంతరాలు వ్యక్తం చేసేవాడని అతడి తల్లి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అపరిమిత ఆశావాద దృక్పథంతో ఉండే అతడిలో రానురాను ఏఐపై అనుమానాలు పెరిగిపోయాయని అన్నారు. మానవత్వానికి ఏఐతో ముప్పు అని భావించడం మొదలెట్టాడని తెలిపారు

## ఇంతకీ ఎవరీ కుల్మన్ ఘీసింగ్

**మేకార్తి దినపత్రిక ఖాట్మాండూ, సెప్టెంబర్ :**

యువత నిరసనల కారణంగా నేపాల్ అట్టుడికిపోయింది. దీంతో సైన్యం రంగంలోకి దిగి తక్షణ చర్యలు చేపట్టింది. యువత నిరసనలు, దాడుల నేపథ్యంలో ప్రధాని కేపీ శర్మ ఓలీతోపాటు మంత్రులంతా తమ తమ పదవులకు రాజీనామా చేశారు. మరో వైపు కర్ఫ్యూ విధించడంతో.. శాంతి భద్రతలు ఇప్పుడిప్పుడే కదుటపడుతున్నాయి. అయితే దేశ తాత్కాలిక ప్రధానిగా మాజీ సుప్రీంకోర్టు చీఫ్ సుశీల కర్కా పేరును జెన్ జెడ్ ఇప్పటికే ప్రతిపాదించినట్లు వార్త కథనాలు వెల్లడిస్తున్నాయి.

అలాంటి వేళ.. కుల్మన్ ఘీసింగ్ పేరు సైతం జెన్ జెడ్ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. దీంతో ఇంతకీ కుల్మన్ ఘీసింగ్ ఎవరంటూ చర్చ సాగుతోంది. ప్రధాని పదవికి కేపీ శర్మ ఓలీ రాజీనామా చేసిన రెండు రోజుల తర్వాత ఈ పేర్లను జెన్ జెడ్ ప్రతిపాదించాయి. ఇక ఖాట్మాండూ మేయర్ బాలేంద్ర షా పేరు సైతం తాత్కాలిక ప్రధాని రేసులో ఉన్నట్లు సమాచారం.

ఇంతకీ కుల్మన్ ఘీసింగ్ ఎవరు..

నేపాల్ విద్యుత్ అథారిటీకి చీఫ్‌గా గతంలో ఆయన విధులు నిర్వహించారు. అయితే గతంలో నేపాల్‌లో నిత్యం విద్యుత్ సరఫరా నిలిచిపోయేది. అది కూడా ఎంతగా అంటే.. రోజుకు 18 గంటల పాటు విద్యుత్‌ను సరఫరా నిలిచిపోయేది.

దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారు. అలాంటి సమయంలో ఎలక్ట్రికల్ ఇంజనీర్ అయిన ఘీసింగ్.. నేపాల్ విద్యుత్ అథారిటీ చీఫ్‌గా పగ్గాలు చేపట్టారు. ఆ తర్వాత విద్యుత్ కోతలనేది లేకుండా చేయడంలో ఆయన నూటికి నూరు శాతం సఫలీకృతులయ్యారు. ఈ నేపథ్యంలో ఘీసింగ్ సేవలను దేశ ప్రజలు ప్రశంసించారు.

